క్లుప్తంగా

వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కొఠారు



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దెందులూరు: గడపగడపకు మన ప్రభుత్వం, స్పందన కార్యక్రమాల్లో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి అన్ని శాఖల ఉద్యోగులు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో దెందులూరు, పెదపాడు, పెదవేగి, ఏలూరు రూరల్ మండలాల నుంచి రోడ్లు, బదిలీలు, రుణాలు, స్థలాలు, డ్రెయిన్లు, స్వయం ఉపాధి, వ్యక్తిగత అవసరాలపై ప్రజలు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి వివరించి వినతిపత్రాలు అందజేశారు. వీటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులకు సిఫార్సు చేశారు. సీతంపేట గ్రామ సర్పంచ్ పరసా లక్ష్మీ సుజాత కనకరాజు, పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, నాయకులు ఉదయ్ తదితరులున్నారు.

అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ



రావులపర్రులో ప్రతిష్ఠించిన విగ్రహాలు

ఉంగుటూరు: రావులపర్రు గ్రామంలో మహాలక్ష్మి, కట్లమ్మ వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంలో అమ్మవార్లకు విశేష పూజలు చేశారు. గామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు.

సామూహిక భజనలు

భీమడోలు: గుండుగొలనులో దేవీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం పౌర్ణమిని పురస్కరించుకుని సామూహిక హారతి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ డి.శంకరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు వగ్వాల మీనాకుమారి అచ్యుతరామారావుల ఆధ్వర్యంలో పరిసర గ్రామాల మహిళలు చేరుకుని స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం సామూహిక హారతి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకుడు మంగపతి అచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. నీలంశెట్టి రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

జగన్ ఫొటో పెట్టుకుని శంకుస్థాపన



జగన్ ఫొటో పెట్టుకుని శంకుస్థాపన చేస్తున్న జిత్తుక మాణిక్యం దంపతులు

ఉంగుటూరు: ఇంటి స్థలం, ఇల్లు ఇచ్చింది జగనే కనుక జగనే దేవుడు అంటూ చేబ్రోలు గ్రామంలో జిత్తుక మాణిక్యం,జాన్సిరాణి దంపతులు జగన్ ఫొటో పెట్టుకుని శంకుస్థాపన చేశారు. శనివారం మంచి రోజు కావడంతో కొంతమంది లబ్ధిదారులు శంకస్థాపన చేసుకున్నారు. అందరు మనకు నచ్చిన దేవుడు ఫొటో పెట్టుకుని పూజలు చేస్తారు. అందుకు భిన్నంగా జిత్తుక మాణిక్యం, జాన్సిరాణి దంపతులు వైఎస్సార్ అభిమానులు. జాన్సిరాణి చేబ్రోలు పంచాయతీలో 4 వ వార్డు మెంబరుగా కూడా పనిచేస్తోంది. ఈక్రమంలో జగన్ ఫొటో పెట్టుకుని శంకుస్థాపన చేసి వారి అభిమానాన్ని దంపతులు చాటుకున్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పాపారావు, బాబ్జి, వైసీపీ నాయకుడు ఆకులరాజులు పాల్గొన్నారు.

6న ఇంటర్వ్యూలు

ఏలూరు (టూటౌన్): జిల్లా ఉపాధి కార్యాలయం, సెట్‌వెల్, ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని సెట్‌వెల్ కార్యాలయంలో ఈనెల 6న ఉదయం 10.30 నుంచి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. వేరియంట్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయుల నియామకానికి బీఈడీ, డీఈడీ, డిగ్రీ, పీజీ విద్యార్హతలు ఉండి 19 నుంచి 40 సంవత్సరాలు వయస్సు ఉన్న వారు అర్హులుగా పేర్కొన్నారు. మ్యాక్స్ సెక్యూరిటీలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు 10వ తరగతి పాసయి ఉండి ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవర్ ఉద్యోగానికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, అభ్యర్థుల వయస్సు 19 నుంచి 45 సంవత్సరాలు మధ్య ఉండాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లు 88868 82032.91827 72465, 77999 27615లో సంప్రదించాలని వివరించారు.

5న మానవత సమావేశం

దెందులూరు: స్వచ్ఛంద సేవా సంస్థ మానవత మండల సమావేశం ఈ నెల 5న మేధినరావుపాలెం గ్రామంలో నిర్వహించనున్నట్టు మండల చైర్మన్ సాంబశివరావు, అధ్యక్షుడు వేణుగోపాల్ తిలక్ తెలిపారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నిడమర్రులో గడపగడపకు మన ప్రభుత్వం



నిడమర్రులో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం సాయంత్రం నిడమర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ఉత్సాహంగా జరిగింది. విపరీతమైన ఉక్కపోతతో అల్లాడిపోతున్నా ఎమ్మెల్యే వాసుబాబు వైసీపీ శ్రేణులతో కలసి రాత్రి 9 గంటల వరకూ ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో 162వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. మండలంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ సమస్యలు పరిష్కారానికి రూ22 కోట్లు నిధులు కేటాయించామన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ సమస్యను అధికమించేందుకు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించామన్నారు. మండలంలోని జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయి విద్యుత్ సౌకర్యం, మంచి నీటి సదుపాల కల్పనకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఏవిధంగా ఇబ్బంది పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించామన్నారు. అర్హులైన ప్రతి రైతుకు వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో వ్యవసాయ పనిముట్లు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. సచివాలయలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లీనిక్‌ల భవనాలు పూర్తి చేసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వాసుబాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సచివాలయం మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిసే జాన్‌బాబు, సర్పంచ్ పాట్నూరి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షులు దూసనపూడి సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఉపసర్పంచ్‌పోలిశెట్టి మురళి, నీటి సంఘం అధ్యక్షులు మండ పోలయ్య, కన్నాజీ బాలాజీ, చలంశెట్టి బాబులు, దూలం ధాత్రిరావు, ఎలిశెట్టి మురళి, నడిమింటి వెంకటేష్, వగ్వాల రాధాకృష్ణ, రుద్ర సుబ్బరావు, కన్నాజి రామకృష్ణ, సూతాని యోసు, పేరిచర్ల రాంబాబు అంబళ్ల శ్రీను, పతివాడ శ్రీను తదితరులున్నారు.

'అన్నదాతకు అండగా నిలిచాం'



ప్రభుత్వం నుంచి అందిన పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి: అన్ని వర్గాలతోపాటు అన్నదాతకు అండగా నిలిచామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆయన శనివారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద దెందులూరు నియోజకవర్గంలో 26,827 మంది రైతులకు రూ.17 కోట్ల పైగా నగదును అందించామని ఎమ్మెల్యే చెప్పారు. 264 మంది రైతులకు రోటవిటర్లు, హార్‌వెస్టర్లు, ట్రాక్టర్‌లు, వ్యవసాయ యంత్ర పరికరాలు రూ.8.32 కోట్లు విలువ చేసే వాహనాలు, పనిముట్లు అందించి, రూ.3 కోట్ల సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్యే వివరించారు. ఏఎంసీలో అత్యాధునిక లెమన్ గ్రేడెడ్ మెషీన్‌ను కూడా ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో రైతాంగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా దాదాపు 750 హామీల మ్యానిఫెస్టోలో ఏ ఒక్క హామీ నెరవేర్చని చరిత్ర చంద్రబాబుదని, ఆయన వచ్చాడంటే వర్షాలు కూడా పడవని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఎంపీపీ తాతా రమ్యకుమార్, సొసైటీ అధ్యక్షుడు పెనుమాక వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ మేకా గంగాధరరావు, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యురాలు చోడిశెట్టి ప్రభావతి, మేకా వసంత్, చోడిశెట్టి వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకటేశ్వరరావు, సొంగ సోమేశ్వరరావు, తాళం వెంకటేశ్వరరావు, సుభాని, మస్తాన్, కాసిం, మోతీ, జగదీష్, పరసా వరలక్ష్మి, పోకల రాంబాబు, పులవర్తి త

అపూర్వ సమ్మేళనం.. అంతులేని ఆనందం..



గణపవరంలో కలుసుకున్న పదోతరగతి 1978-79 బ్యాచ్ విద్యార్థులు

గణపవరం: వారంతా నాలుగున్నర దశాబ్దాల క్రితం ఒకే తరగతిలో కలసి చదువుకున్న విద్యార్థులు. ప్రస్తుతం వారు అరుపదుల వయస్సుకు చేరుకున్నారు. రిలో చాలామంది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసి రిటైరయ్యారు. మరికొందరు రిటైర్‌మెంట్‌కు చేరువలో ఉన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేసి మనుమలు, మనుమరాళ్లతో ఆడుతూ పాడుతూ ఆనందంగా కాలక్షేపం చేస్తున్నారు. అయినా వారంతా శనివారం చిన్న పిల్లల్లా మారిపోయారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా శనివారం తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకుని, ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని మురిసిపోయారు. తరగతి గదులలో చేసిన అల్లరి, పాఠశాలలో జరిగిన సంఘటనలు చెప్పుకుంటూ ఆనందంగా కాలం గడిపారు. అనుకోకుండా ఈకలయిక నిర్ణయించడంతో చాలామంది అప్పటి విద్యార్థులు వీలు కుదరక సమ్మేళనానికి హాజరుకాలేక పోవడంతో వచ్చే డిసెంబర్‌నెల 9వ తేదీన మరోసారి ఈబ్యాచ్ విద్యార్థులంతా కలుసుకుని అపూర్వ సమ్మేళనం జరుపుకోవాలని తీర్మానించుకున్నారు. అప్పుడు తమకు చదువుచెప్పిన గురువులను సత్కరించాలని, చదువు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకున్నారు.

బాలల భవితకు బడిబాట

- బడి మానేసిన పిల్లల వివరాల సేకరణలో అధికారులు
- పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు



పరిధిలోని అరుంధతీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న హెచ్‌ఎం ఎం.శరీన్, పేరెంట్స్

భీమడోలు: ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలను చేర్పించాలని కోరుతూ భీమడోలు నెం.4 పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, పేరెంట్స్ కమిటి సభ్యులు శనివారం ఇంటింటికీ వె వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురి విద్యార్థులను చేర్పించుకున్నారు. హెచ్‌ఎం ఎం.శరీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, పేరెంట్స్ కమిటి సభ్యులు ఐదేళ్లు నిండిన చిన్నారులు ఇంటింటికీ వెళ్లి వారి తల్లిదండ్రులతో పలు విషయాలను వివరించారు. భీమడోలు నెం.4 పాఠశాలను నాడు నేడు పథకంలో కొత్త భవనం, ఇతర మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. ఇక్కడ కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధనను అందిస్తామంటూ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు ఉన్నత విద్యావంతులు అని, చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించడంలో దిట్ట అంటూ వినూత్న తరహాలో ప్రచారం చేశారు. ఆసక్తి గల చిన్నారుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని, తమ పిల్లలందరికి అదే రోజు జగనన్న విద్యా కానుక కిట్లు అందిస్తామని హెచ్‌ఎం ఎం.శరీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఝాన్సీ, వార్డు సభ్యుడు పార్వతీ, టీచర్ కె.పరమానందం, అంగన్‌వాడీ సిబ్బంది గంగా, తల్లిదం

క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నాని

దెందులూరు: యువత విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలని వెఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శనివారం మేధినరావుపాలెంలో టీ-20 క్రికెట్ పోటీలను ఆయన టాస్ వేసి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ శివారు ప్రాంతాల్లోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడల అభివృద్ధి, ప్రోత్సాహానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.దుర్గాకుమారిరాజు, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల వెంకటేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, నాయకులు మేడికొండ రాజా, మేధినరావు పాలెం యూత్ పాల్గొన్నారు.

పార్టీ విజయానికి ఐటీ విభాగం కృషి



మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న పవన్‌కుమార్

దెందులూరు: వైఎస్సార్‌సీపీకి వెన్నెముక్కగా ఉన్న ఐటీ విభాగం వచ్చే ఎన్నికల్లోనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తుందని ఐటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు గూడపాటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 సీట్ల సాధనకు ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పోసింరెడ్డి సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ వివరాలను శనివారం ఆయన దెందులూరు మండలం పోతునూరులో వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఏలూరు జిల్లాలో అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామ కమిటీలు త్వరలో నియామకం పూర్తి చేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి ఐటీ విభాగం విశిష్ట సేవలందించేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొఠారు అబ్బయ్యచౌదరి సూచనలు, సలహాలను రాష్ట్ర కమిటీకి వివరించినట్టు చెప్పారు.

పుస్తక పఠనంతో బంగారు భవిష్యత్తు



భీమడోలులో పుస్తక పఠనం చేస్తున్న చిన్నారులు

భీమడోలు: పుస్తక పఠనంతోనే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 27వ రోజైన శనివారం ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగాయి. తొలుత చిన్నారులకు చేపల పిల్లల సాహసం అనే నీతి కథతో పాటు పలు నీతి కథలను మండే సుధాకర్ చిన్నారులకు వివరించి అందులోని నీతిని తెలిపారు. రిసోర్స్‌పర్సన్లు, పాఠకులు, సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలి

పెదపాడు : దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించామని గ్రంథపాలకుడు జి.రాంబాబు తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 27వ రోజు శిక్షణలో భాగంగా విద్యార్థులు భారత దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన మహనీయులు జీవిత చరిత్రలను గురించి వివరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు

పెదవేగి : వేసవిలో విద్యార్థులకు చక్కటి ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని పెదవేగి గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం క్యారమ్స్ పోటీలు నిర్వహించామని, విద్యార్థుల్లో మేధాశక్తి పెరిగి చదువులో చక్కగా రాణిస్తారని ఆయన పేర్కొన్నారు.

భీమడోలులో మజ్జిగ పంపిణీ



భీమడోలు బస్టాండ్‌లోని బస్సుల్లో ప్రయాణికులకు మజ్జిగను అందిస్తున్న మానవత సభ్యులు

భీమడోలు: వీస్తున్న వడగాల్పుల్లో ప్రయాణాలు సాగించే ప్రయాణికులు, భక్తులకు, బాటసారులకు శనివారం స్వచ్ఛంధ సేవా సంస్థలు మజ్జిగను అందించి తమ సేవాగుణాన్ని చాటుకున్నాయి. భీమడోలు బైపాస్ రోడ్డులోని సంతమార్కెట్ వద్ద సత్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు మజ్జిగను అందించి వారి దాహార్తిని తీర్చుతున్నారు. ప్రతి రోజు దాతల సహకారంతో వెయ్యి మందికి మజ్జిగను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. భీమడోలు మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత పరమేశ్వరరావు ఆర్థిక సాయంతో మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు వర్ధినేడి సత్యసాయి, మానవత జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు, ప్రతినిధులు, దూడి రాజేష్, అల్లాడ ప్రసాద్, చోడవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అతిసార లక్షణాలుంటే ఓఆర్ఎస్ ఇవ్వాలి



పిప్పర పీహెచ్‌సీలో అతిసార వ్యాధి లక్షణాల పోస్టర్ విడుదల చేస్తున్న డా. ప్రియాంక

గణపవరం: అతిసార వ్యాధి లక్షణాలున్న పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలను తప్పనిసరిగా వాడాలని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.ప్రియాంక సూచించారు. శనివారం పీహెచ్‌సీ పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లకు అతిసార వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెలలో 14రోజుల పాటు వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి 5 సంవత్సరాల లోపు పిల్లలకు అతిసార లక్షణాలు కనిపిస్తే వారికి ఓఆర్ఎస్‌ద్రావణం, జింక్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. వీటి వాడకం వల్ల పిల్లలు నీరస పడిపోకుండా, వారు కోల్పోయిన శక్తిని, బలాన్ని యధాస్థితికి తీసుకురావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ అన్నాకుమారి, హెచ్‌వి టివిసుబ్బలక్ష్మి, ఆరోగ్యసహాయకుడు నామాలరాజు, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

దెందులూరు: విద్యావేత్త, ఉపాధ్యాయ నాయకుడు దివంగత గొరిపర్తి హరికృష్ణను విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఈఓ సీహెచ్ బుద్ధావ్యాస్ అన్నారు. శనివారం కొవ్వలి శ్రీభక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో అమ్మ సోషల్ డాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది కట్టా సత్యనారాయణ అధ్యక్షతన హరికృష్ణ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన జి.శ్రీదేవి, ఎ.ప్రదీప్, టి.కిరణ్మయిశ్రీలకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతి గొరిపర్తి రామకృష్ణ ఆర్థిక సాయంతో అందజేశారు. అనంతరం హెచ్‌ఎం శర్మ చేతులు మీదుగా వయోవృద్ధులకు బియ్యం పంపిణీ, ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యూటీఎఫ్ నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు

రైలు ప్రమాదం మృతులకు నివాళి

భీమడోలు: ఒరిస్సా వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతులకు తమ ప్రగాఢ సంతాపాన్ని శనివారం భీమడోలు రత్న డిగ్రీ కళాశాల, మాధురి జూనియర్ కళాశాల సిబ్బంది తెలిపారు. భీమడోలులోని డిగ్రీ, జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ఆధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి తమ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అశోక్, ఇంచార్జి పి.బాలులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో పెద్ద తప్పిదంగా నిలుస్తుందని, అటువంటి రైలు ప్రమాదాలు జరగకూడదని దేవుని ప్రార్థించాలన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల కుటుంబాలకు అండగా ఉండాలని వారు కోరారు.

5న ముప్పవరంలో ఎమ్మెల్యే కొఠారు పర్యటన

దెందులూరు: మండలంలోని ముప్పవరం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్ అధ్యక్షతన ఈ నెల 5న నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని ఆయన కోరారు.

ఆశ్రం వద్ద షెల్టర్, లైట్లు ఏర్పాటు చేయాలి

దెందులూరు: ఆశ్రం జంక్షన్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సేవా సంస్థ బీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు శనివారం కోరారు. దెందులూరులో ఆయన మాట్లాడుతూ విజయవాడ - రాజమండ్రి ప్రాంతాలకెళ్లే ప్రయాణికులు నిలువ నీడలేకుండా ఇబ్బందులుపడుతున్నట్లు చెప్పారు. రాత్రివేళల్లో లైటింగ్ సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు నానా అగచాట్లు పడుతున్నారని తెలిపారు.

నేడు నిడమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం (163వ రోజు) మండల కేంద్రం నిడమర్రు గ్రామంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి జరిగిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొవాలని సత్యకుమార్ కోరారు.

సర్వేరాళ్లు పీకేసిన వ్యక్తులపై కేసు

పెదపాడు : మండలంలోని ప్రభుత్వ సర్వేయర్ వేసిన సర్వే రాళ్లను పీకేసిన వ్యక్తులపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పెదపాడు మండలం ఏపూరు గ్రామంలో గత నెల 31న గ్రామ సర్వేయర్ వేసిన సరిహద్దు రాళ్లను పీకేసి తమ విధులకు ఆటంకం కలిగించారని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ చల్లా కేసు దర్యాప్తు చేపట్టారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఐదుగురి ఎంపిక

దెందులూరు: కొవ్వలి హైస్కూల్ నుంచి ఐదుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎస్ఎస్ఎల్‌వీజీ శర్మ శనివారం తెలిపారు. వీరిలో గోవాడ అనంత సతీష్, గొరిపర్తి సౌమ్య దుర్గారాణి, బీడ జ్యోతి లోహిత్‌కుమార్, పండుల ఉదయ్‌కిరణ్, గొల్ల పల్లవి ఉన్నట్టు చెప్పారు. వీరిని అభినందించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.